APTEL/2008/28200

## 30న టెన్త్ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 25 : తెలంగాణలో పదోతరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 30న విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం ఏప్రిల్ 24న ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయిందని, డీకోడింగ్ ప్రక్రియ కూడా చివరి దశకు చేరుకుందని ఆయన వెల్లడించారు. ఏప్రిల్ 30న ఉదయం 11 గంటలకు ఫలితాలను వెల్లడించనున్నట్లు ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల సందర్భంగా.. ఈ విషయాన్ని విద్యాశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు 2,676 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ ఏడాది 5,08,385 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.




# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక


ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## గోబెల్స్ ప్రచారం చేస్తున్న కేసీఆర్ : మంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్ పదే పదే అబద్దాలతో గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. పదేండ్లు సీఎం గా పని చేసి పచ్చి అబద్దాలు చెప్పారని నీటి పారుదల శాఖ, పౌర సంబంధాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నిజాలుచెప్పాలసిన బాధ్యత మంత్రులుగా మాపై ఉంది. విద్యుత్ విషయంలో 7 వేల మెగావాట్ల నుంచి 12 వేలకు పెంచామని చెప్పటం పచ్చి అబద్ధం. పదేళ్లలో వాళ్లు స్టార్ట్ చేసి పూర్తి చేసింది కేవలం భద్రాద్రి పవర్ ప్లాంట్. అదికూడా అవుట్ డెటెడ్. కాళేశ్వరం నేను రిపేర్ చేస్తా అని కేసీఆర్ అన్నాడు. కేసీఆర్ హయాంలోనే కదా అది నాశనం అయ్యింది. కాళేశ్వరం మీద 95 వేల కోట్లు ఖర్చు చేశారు. పూర్తి చేయాలంటే 1.5 లక్షల కోట్లుఅవుతుందని అన్నారు. మేడిగడ్డ కుంగింది అక్టోబర్ 21, 2023 న. మేము అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 7 న. కుంగిన 45 రోజులకు కూడా కేసీఆర్ నోరు మెదపలేదు.

సంపుటి: 15 సంచిక : 312 కరీంనగర్ శుక్రవారం, ఏప్రిల్ 26, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారు : కేంద్ర మంత్రి అమిత్ షా



సిద్దిపేట : లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు మరో పక్షం రోజుల సమయమే ఉండడంతో బీజేపీ అగ్ర నాయకత్వం తెలంగాణపై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు, వీధి సమావేశాలు, ఇంటింటి ప్రచారం ఉధృతం చేసింది. ఆయా సభలు, రోడ్డు షోల్లో పాల్గొనేందుకు బీజేపీ అగ్ర నాయకత్వం తరలి వస్తోంది. మెదక్ పార్లమెంటు అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా సిద్దిపేట సభలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ' కశ్మీర్‌ను భారత్‌లో శాశ్వతంగా అంతర్భాగం చేసేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. తెలంగాణలో 12 స్థానాల్లో బీజేపీని గెలిపించాలి. అయోధ్యలో రామమందిరం కోసం మోదీ కృషి చేశారు. మజ్లిస్‌కు భయపడటం వల్లే బీఆర్ఎస్, కాంగ్రెస్ విమోచన దినోత్సవం నిర్వహించట్లేదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు తీసుకువస్తాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఏకతాటిపై నడుస్తున్నాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతిలో మునిగిపోయాయి. కాంగ్రెస్ నేతలు తెలంగాణను ఢిల్లీ ఏటీఎంగా మార్చారు' అని అమిత్‌షా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో ప్రధాని మోదీ మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ నెల 30న ప్రధాని జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఆంథోల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు.

## దేశంలో రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

# పదేండ్ల మోసం, వందేళ్ల విధ్వంసం - బిజెపి పాలనపై కాంగ్రెస్ ప్రజా ఛార్జీషీట్ విడుదల

హైదరాబాద్ ఏప్రిల్ 25 : బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా.. కృష్ణా జలాల్లో వాటా వంటి అంశాలతో ఛార్జ్‌షీట్ లో పలు విషయాలను ప్రస్తావించింది.. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బీజేపీకి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి అన్నారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. కొందరి ఒత్తిళ్లకు మోదీ తలొగ్గారంటూ రేవంత్ పేర్కొన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు.. హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు.



అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. అగ్గిపెట్టె, అగరుబత్తిపై కూడా జీఎస్టీ విధించారు.. నయా భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. పదేళ్లలో మోదీ రూ.113 లక్షల కోట్ల అప్పు చేశారు.. ఎల్ఐసీ సహా ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మేస్తున్నారన్నారు.. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు.

## మోదీ, రాహుల్‌కు షాక్.. ఆ విషయంలో వివరణ ఇవ్వాలని ఈసీ నోటీసులు

ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేస్తున్న పార్టీలు ఒకడుగు ముందుకేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘిస్తున్నాయి. ఎంసీసీని ఉల్లంఘించినందుకుగానూ ఈసీ దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలకు షాక్ ఇచ్చింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని అతిక్రమించినందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈసీ గురువారం నోటీసులు జారీ చేసింది. ఆయా పార్టీల నేతలు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏప్రిల్ 29 ఉదయం 11 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈసీ నోటీసులో నిబంధనలు అతిక్రమించిన నేతల పేర్లను పేర్కొనకపోవడం గమనార్హం. "సాధారణంగా పార్టీలు తమ అభ్యర్థులపట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారి ఆదేశాలు లేకుండా ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. కానీ పార్టీల అధినేతలే ఈ కామెంట్లు చేస్తున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారి ప్రసంగాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి.


# ఆ ప్రాజెక్టు కోసం కేసీఆర్‌ని విచారిస్తాం జస్టిస్ చంద్ర ఘోష్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: కాళేశ్వరం బ్యారేజీల అవకతవకలు, మేడిగడ్డ బ్యారేజ్ కుంగడం తదితర విషయాలపై విచారించడానికి జస్టిస్ చంద్ర గోష్ కమిషన్‌ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన విషయం తెలిసిందే. నేటి(గురువారం) నుంచి జస్టిస్ చంద్ర ఘోష్ విచారణను ప్రారంభించారు. ఈ విచారణలో పలు కీలక అంశాలను దృష్టిలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మీడియాతో జస్టిస్ చంద్ర ఘోష్ చిట్‌చాట్ చేశారు. మీడియాతో పలు కీలక విషయాలను పంచుకున్నారు. అవసరం అయితే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పిలిచి కాళేశ్వరం ప్రాజెక్టుపై తమకు కావాల్సిన సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. రెండు, మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై ప్రజల నుంచి కూడా అభిప్రాయ సేకరణ చేస్తామని తెలిపారు. విచారణలో నిపుణుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ రిపోర్ట్, కాగ్ రిపోర్టులను కూడా దృష్టిలోకి తీసుకుంటామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీర్లతో త్వరలోనే భేటీ అవుతామని.. ఎన్డీఎస్ఏ అథారిటీతో కూడా సమావేశం అవుతామని స్పష్టం చేశారు. టెక్నికల్ అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారణ కొనసాగిస్తామన్నారు. తాను స్వతహాగా ఇంజనీర్‌ని కాదని.. తనకు అందరి సహాయ సహకారాలు అవసరమని వివరించారు. తాను ముఖాలను చూసి విచారణ చేయనని.. లీగల్ అంశాల ఆధారంగానే విచారణ కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టుకు సంబంధం



ఉన్న అందరినీ కలుస్తామని.. తమకు కావాల్సిన సహాయ సహకారాలను తీసుకొని విచారణ చేస్తామన్నారు. లీగల్ సమస్యలు తలెత్తకుండా విచారణ కొనసాగిస్తామని.. ఏమైనా ఇబ్బంది అయితే స్టే వచ్చే అవకాశం కూడా ఉంటుందన్నారు. నిర్మాణ సంస్థలతో పాటు అవసరమైతే రాజకీయ నాయకులకు సైతం నోటీసులు ఇవ్వాల్సి వస్తే ఇస్తామని స్పష్టం చేశారు. రెండో విడతలో భాగంగా మేడిగడ్డ గ్రౌండ్‌కు వెళ్లి బ్యారేజీలను పరిశీలిస్తామని వివరించారు. ఇప్పటికైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని.. చాలా విషయాలను తెలుసుకున్నామని అన్నారు. నివేదికల ఆధారంగానే విచారణ కొనసాగుతుందని.. దాంతోపాటు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుంటామని జస్టిస్ చంద్ర గోష్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కేసీఆర్ అనే నాణేనికి బొమ్మాబొరుసు : బండి సంజయ్



కరీంనగర్, ఏప్రిల్ 25 : కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ ఇవాళ నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్ పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో కాషాయం శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్... తాను లోకల్ అని మిగతా వారంతా నాన్ లోకల్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ ఇంకా ఏమన్నారంటే..." కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు. వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు. వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు.

# నామ్‌దార్లు.. కామ్‌దార్‌లను అవమానించడం కొత్తేమీ కాదు: ప్రధాని మోదీ



రాహుల్ గాంధీ తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. కుల గణన గురించి మాట్లాడినప్పుడు మోదీ కులం లేదు.. అంటారని.. మీరు ఎలా ఉన్నారు?..అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ తరుణంలో తనపై చేసిన వ్యాఖ్యలపై ప్రధాని మోదీ స్పందించారు. తనపై కాంగ్రెస్ "షెహజాదా" రాహుల్ గాంధీ చేసిన అవమానకరమైన వ్యాఖ్యల పట్ల ప్రజలు కలత చెందవద్దని, కోపగించవద్దని అభ్యర్థిస్తున్నానన్నారు. తాము "కామ్‌దార్" (పనివంతులు).. అతనికి "నామ్‌దార్" (పేరు కలిగిన వారు) అనే పేరు ఉంది.. "నామ్‌దార్లు" సంవత్సరాలుగా "కామ్‌దార్‌లను" అవమానించడం కొత్తేమీ కాదు.. కాబట్టి ప్రజలు అతనిపై స్పందించి సమయం వృధా చేసుకోకుండా ముందుకు సాగాలి. అతను (రాహుల్ గాంధీ) చాలా కలత చెందాడు.. కలవరపడ్డాడు.. అతను కొన్ని రోజుల్లో మమ్మల్ని కూడా మరింత అవమానపరుస్తాడు. మేం సామాన్యులం, తాను పేద తరగతి నేపథ్యం నుంచి వచ్చాను కాబట్టి ఇలాంటి అవమానాలు తనకు కొత్త కాదు.. అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని మొరెనాలో విజయ్ సంకల్ప్ ర్యాలీని ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. వారసత్వ పన్నుపై కూడా మోదీ కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. వారసత్వ పన్నుకు సంబంధించిన వాస్తవాలు కళ్లు తెరిపిస్తాయి.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరణించినప్పుడు, ఆమె పిల్లలు ఆమె ఆస్తిని పొందారు.. ఇంతకుముందు ఒక రూల్, ఆస్తి పిల్లలకు వెళ్లే ముందు దానిలో కొంత భాగాన్ని ప్రభుత్వం తీసుకుంది. ఆస్తి ప్రభుత్వానికి వెళ్లకుండా కాపాడేందుకు, అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ వారసత్వ చట్టాన్ని రద్దు చేశారు.. అంటూ పేర్కొన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో దేశవ్యాప్తంగా సామాజిక-ఆర్థిక సర్వే.. తీవ్ర దుమారం రేపగా.. రాహుల్ గాంధీ దీనిపై బుధవారం మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై పలు వ్యాఖ్యలు చేశారు.



## డా. సుధీర్ కుమార్ తరపున 4 సెట్ నామినేషన్ దాఖలు

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి డా. మారేపల్లి సుధీర్ కుమార్ గారి తరపున రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కు 4వ సెట్ నామినేషన్ పత్రాలను ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు గారు, కుడా మాజీ చైర్మన్లు సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు, మర్రి యాదవ రెడ్డి గారు, వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి సమర్పించారు.



చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కాసానీ వీరేశ్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు గురువారం నామినేషన్ సమర్పించారు.

## ఆగష్టు 15 లోపు రైతు రుణమాఫీ నిజం అయితే

# రాజీనామా పత్రంతో అమరవీల స్థూపం వద్దకు రావాలి

## రేవంత్ రెడ్డికి ఎంఎల్ఏ హరీష్ రావు సవాల్



మెదక్: ఆగష్టు 15 లోపు రైతు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు సిఎం రేవంత్ రెడ్డి రావాలని మాజీ మంత్రి, ఎంఎల్ఏ హరీష్ రావు సవాల్ విసిరారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని, రేవంత్ రెడ్డికి దమ్ముంటే రావాలన్నారు. మెదక్ రోడ్ షో లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. 'రాజీనామా లేఖలను ఇద్దరం కలిసి మేధావులు చేతిలో పెడదాం. సిఎం రేవంత్ రెడ్డి చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు స్పీకర్ కు ఇస్తారు. చేయకుంటే రేవంత్ రాజీనామా లేఖను గవర్నర్ కు ఇస్తారు. రాజీనామాకు సిద్ధమేనా అని అడుగుతున్నానని సవాల్ విసిరారు. గతంలో కొడంగల్ లో రాజకీయ సన్యాసం తీసుకుంటా అని రేవంత్ తోక ముడిచాడని, ఇప్పుడు అదే రిపీట్ అవుతుందని ఎద్దేవా చేశారు. ఉద్యమకారులు, బి ఆర్ ఎస్ పార్టీ అంటే ఎండ కూడా బయపడుతుందని, 25 సంవత్సరాలలో మెదక్ లో గులాబీ జెండా ఎగురుతుందని వేరే జెండా ఎగురడం లేదు, మెదక్ జిల్లా గులాబీ అడ్డా, మళ్ళీ బి ఆర్ ఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో కెసిఆర్ ఏం చేశారని రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కెసిఆర్ తోనే కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని, కెసిఆర్ నిర్మించిన కలెక్టర్ ఆఫీస్ కు నామినేషన్ కార్యక్రమంలో రేవంత్ పాల్గొన్నారన్నారు. పేగులు మెడలో రాక్షసులు వేసుకుంటారని సిఎం స్థాయి తగ్గించుకొని మాట్లాడాలి, మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు రేవంత్ కు లేదని ఘాటుగా విమర్శించారు.

# ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలి : పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా



పెద్దపల్లి, ఏప్రిల్ -25: లోక్ సభ ఎన్నికల నివేదికలను సకాలంలో సమర్పించాలని, ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సమన్వయంతో పని చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లోక్ సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా, పోలీస్ పరిశీలకులు మనీష్ చౌదరి, పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్,మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి.సంతోష్, సహాయ అసెంబ్లీ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పార్లమెంట్ సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలు చేసే కార్యక్రమాల నివేదికలను సకాలంలో సమర్పించాలని అన్నారు. ప్రతి రోజు వార్తా పత్రికలలో ఎన్నికలకు సంబంధించి వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్త వివరాలు, సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులు, ఎన్నికల తనిఖీలలో చేస్తున్న జప్తు వివరాలు ఎప్పటికప్పుడు సమర్పించాలని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో తుది ఓటర్ జాబితా రూపొందించి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ పురోగతికి సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్ అందేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్ వివరాలు, వాటిలో ఎన్ని పోస్టల్ ఓట్లు నమోదయ్యాయి అనే అంశంపై ప్రతిరోజూ నివేదిక అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ తరలించేందుకు అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని, ముందస్తుగా రూట్ పరిశీలించాలని, పట్టణ ప్రాంతాలలో ఇరుకు సందులలో పోలింగ్ కేంద్రాలు ఉన్నాయా అక్కడికి వాహనం వెళ్లేందుకు వీలు ఉంటుందా ముందుగానే పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. పోలింగ్ సమయంలో ఎన్నికల ఏజెంట్లకు సెల్ ఫోన్ అనుమతి ఉండదని, పోలింగ్ కేంద్రం వద్ద ఏజెంట్లు ఓటర్లతో సంభాషించ డానికి వీలులేదని, దీనిపై పోలింగ్ సిబ్బందికి తగిన సమాచారం ఆదేశాలు జారీచేయాలని ఎన్నికల పరిశీలకులు సూచించారు. పోలింగ్ సమయంలో ఒకే చోట అధికంగా ప్రజలు గుమీగూడకుండా జాగ్రత్త వహించాలని, ఎన్నికల ప్రచార సమయంలో వివిధ రాజకీయ పార్టీల స్టార్ క్యాంపైనర్లు పర్యటించే సమయంలో వీడియో బృందాలతో పాటు అధికారులు తప్పనిసరిగా వెళ్లాలని, ప్రచారంలో ఏదైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితా దగ్గరి నుంచి కౌంటింగ్ ముగిసే వరకు ప్రతి అంశంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని, పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఇప్పటివరకు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశామని ఇదే స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పెద్దపల్లి పార్లమెంట్ పోలీస్ పరిశీలకులు మాట్లాడుతూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే దిశగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు ఆయన సూచించారు. నిష్పక్షపాతంగా పారదర్శకంగా విధులు నిర్వహించాలని,ఎన్నికల ర్యాలీలకు, సభలకు అనుమతులు ఇచ్చే సమయంలో నిబంధనలు పాటించాలని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా మాట్లాడుతూ, అభ్యర్థుల ప్రచార ఖర్చుల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. స్టాటిక్ సర్వేలెన్సు, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వేలన్సు, వీడియో వ్యూయింగ్ , అకౌంటింగ్ బృందాలు వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

# గడీల వారసులు కావాలా?.... గరీబోళ్ల బిడ్డ కావాలా? కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు వందల కోట్ల ఆస్తులున్నయ్



"కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు... వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు.. నాకు వాళ్లలాగా కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. వాళ్లకు ఆస్తి కోట్ల రూపాయలు... కానీ నా ఆస్తి మీరే... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు.. నేను మీ కోసం కొట్లాడి వేల కేసులు పెట్టినా భయపడనోన్ని...గడీల వారసులు కావాల్నా? గరీబోళ్ల బిడ్డ బండి సంజయ్ కావాల్నా గుండెమీద చేయి వేసుకుని ఓటేయండి" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరూ కేసీఆర్ అనే నాణేనికి బొమ్మాబొరుసు లాంటి వారని పేర్కొన్నారు. కరీంనగర్ బీజేపీ అభ్యర్థిగా ఈరోజు ఉదయం బండి సంజయ్ నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ రజనీకాంత్ పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుత సీఎం, కిషన్ రెడ్డి కరీంనగర్ హెలిప్యాడ్ వద్దకు రాగానే బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, పార్టీ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణరెడ్డి, ప్రతాపరామ క్రిష్ణలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నేరుగా జిల్లా కలెక్టరేట్ వద్దకు వచ్చిన గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డిలతో కలిసి బండి సంజయ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి వెళ్లారు. అక్కడ నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ముగ్గురూ కలిసి ఒకే కాన్వాయ్ లో ఎస్సారార్ డిగ్రీ కాలేజీ వద్దకు వెళ్లారు.. అక్కడికి వచ్చి వేలాది మంది కార్యకర్తలతో ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. వారందరికీ అభివాదం చేస్తూ ముగ్గురు నేతలు ఓపెన్ టాప్ వాహనం ఎక్కారు. వారిని చూడగానే కార్యకర్తలంతా మోదీ...మోదీ...మోదీ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు. బీజేపీ హైకమాండ్ నాకు టిక్కెట్ ఇవ్వగానే... మీ అందరి ఆశీస్సులతో కరీంనగర్ బిడ్డగా నామినేషన్ దాఖలు చేసిన. మోదీని మళ్లీ ప్రధానిగా చేసే అవకాశం కోసం కరీంనగర్ లోని ప్రతి ఒక్కరూ ఎదురు చూస్తున్నారు.. భారత్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్న మోదీకి మద్దతివ్వాలని కోరుతున్నా. మీరు నన్ను గెలిపిస్తే నేను మోదీకి ఓటేస్తా... కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తే రాహుల్ గాంధీకి ఓటేస్తరు.. ఎవరు కావాలో తేల్చుకోండి. నేను మీ బిడ్డను. పక్కా లోకల్. మీరు పెంచి పోషించిన బిడ్డను. మీకోసం నిరంతరం కొట్లాడుతున్న. మీ కోసం లాఠీదెబ్బలు తిన్న. వందల కేసులు పెట్టినా మీకు అండగా నిలిచిన. నిరుద్యోగుల కోసం, ఉద్యోగుల కోసం జైలుకు వెళ్లిన. 317 జీవోకు నిరసనగా ఎంపీ కార్యాలయంలో ధర్నా చేస్తే నా ఆఫీస్ బద్దలు కొట్టి కేసీఆర్ గుంజుకుపోయి జైల్లో వేసినా భయపడలే... ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం కొట్లాడింది నేను. అగ్రవర్ణాల పేదల కోసం పోరాడింది నేను. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్... కేసీఆర్ అనే ముఖానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బొమ్మ, బొరుసు లాంటి వాళ్లు...ఏనాడూ రైతులు, విద్యార్థులు, యువకులు, నిరుద్యోగుల, మహిళలు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా ఉండలేదు. పరామర్శించలేదు. వాళ్లకు వందల కోట్ల రూపాయలు ఉన్నోళ్లు... వందల కోట్లు ఖర్చు చేయడానికి వచ్చినోళ్లు... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదించుకుంటారు. నాకు వాళ్లలాగా కోట్ల ఆస్తుల్లేవు.. కానీ మీ కోసం కొట్లాడి వందల కేసులున్నోడిని. వాళ్లకు ఆస్తి కోట్ల రూపాయలు. కానీ నా ఆస్తి మీరే... వాళ్లు గెలిస్తే వేల కోట్లు సంపాదిస్తరు.. నేను మీ కోసం కొట్లాడి వేల కేసులు పెట్టినా భయపడనోన్ని...వాళ్ల గడీల వారసులు... నేను గరీబోళ్ల బిడ్డను.. ఎవరు కావాలో తేల్చుకోండి.

# దేవుళ్లపై ఒట్టు వేసుడు కాదు.. భార్యాపిల్లలపై రేవంత్ రెడ్డి ఒట్టు వెయ్యాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల వేముల ఏప్రిల్ 25 తెలంగాణ నుండి ఫోకస్ సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో పార్లమెంట్ అభ్యర్థి బి వినోద్ కుమార్ ప్రచారంలో భాగంగా బొంతపేట్ మండల కేంద్రంలో బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పాల్గొని మాట్లాడుతూ మార్పు కోరుకుని ప్రజలు ఆగమయ్యారు. బ్యాంకులకు వెళ్లి 2లక్షల రుణాలు తెచ్చుకొండ్రి డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చి 150 రోజులవుతున్న సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ఆగస్టు 15 వరకు 2లక్షల రుణమాఫీ చేస్తామని దేవుళ్ళ మీద ఒట్లు వేస్తున్నారని...సీఎం రేవంత్ రెడ్డి నీకు నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే ఆగస్టు 15న రైతు రుణమాఫీ చేస్తామని నీ భార్య పిల్లలపై ఒట్టు వేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కోనారావుపేట మండల కేంద్రంలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారితో కలిసి రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. అధికారంలోకి రావాలనే ఆశతో కాంగ్రెస్ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందని అన్నారు.మహిళలకు 2500, కళ్యాణలక్ష్మీ తులం బంగారం, రెండు లక్షల రుణమాఫీ, పెన్షన్ 4000 లు వంటి హామీలు ఏమయ్యాయని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో24 గంటల కరెంటు వ్యవసాయానికి ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ వచ్చిన నాలుగు నెలల్లోనే కరెంటు రావడం లేదన్నారు.. ప్రాజెక్టు లను ఎండబెట్టి సాగు నీళ్లు ఇవ్వడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు అధికరంలోకి వచ్చి 150 రోజులు అయినా రుణమాఫీ లేదు..ఆరు గ్యారెంటీ లు అమలు లేదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రైతు బంధునే రైతులకు ఇయ్యనోడు ఇప్పుడు 2లక్షల రుణమాఫీ చేస్తాడా కూట్లే రాయితీయనోడు ఏట్లే రాయి తీస్తాడా అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# ఆరూరి రమేష్ కి మద్దతుగా వరంగల్ లో నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని ఈటల రాజేందర్



వరంగల్ ఏప్రిల్ 25 : తెలంగాణ నుండి ఫోకస్ ఆరూరి రమేష్ కి మద్దతుగా వరంగల్ లో నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఈటల రాజేందర్. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఛార్జ్ షీట్ పై ఈటల రాజేందర్ స్పందన. మీపాలనా కాలంలో దేశం ప్రంపంచ బ్యాంక్ ముందు చేయిచాచి నిలబడింది. మోదీ గారు వచ్చాక ప్రపంచ ఆర్థిక స్థానంలో 11 వ స్థానం నుండి 5 వ స్థానానికి వచ్చింది అందుకా ఛార్జీషీట్ ? గ్రామాలాల్లో లైట్లు, సిమెంట్ రోడ్లు, కడుతున్న గ్రామపంచాయితీ బిల్డింగ్స్, పెరుగుతున్న చెట్లకు డబ్బులు ఇచ్చింది కేంద్రం. చివరికి సిబ్బందికి జీతాలు కూడా కేంద్రమే ఇస్తున్నందుకా ఛార్జీషీట్ ? రేవంత్ రెడ్డి తప్పకుండా తెలంగాణ ప్రజలు 13 వ తేదీన మీకు ఛార్జీషీట్ పెడతారు. మోదీ గారికి మా ఓటు అని ప్రజలందరూ నిర్ణయించుకున్నారు. ఢిల్లీలో ఉండాల్సింది బీజేపీ అని డిసైడ్ అయ్యారు. అబ్ కీ బార్ చార్ సౌ పార్ ఇదే దేశమంతా నినాదం. ఈ రాష్ట్రంలో మళ్ళీ ఏ ఎన్నిక జరిగినా గెలిచేది బీజేపీ. రాబోయే కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిది బీజేపీనే. ఆరూరి రమేష్ కి మద్దతుగా వరంగల్ లో నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఈటల రాజేందర్.

# ప్రచారం లో దూసుకు పోతున్న బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్



వరంగల్ ఏప్రిల్ 25, తెలంగాణ నుండి ఫోకస్ : వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం ఉదయం పబ్లిక్ గార్డెన్ లో వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాక్ లో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ తెలంగాణ ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ ఎంతో మంది ఉద్యమ కారులకు నిలయం కాకతీయ విశ్వ విద్యాలయము విద్యావంతులు,మేధావులు ఒకసారి ఆలోచించండి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి మన వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గం నకు సంభందించిన సమస్యల పట్ల పరిష్కరించడానికి కృషి చేస్తాను. మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి అని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గారు,మాజీ కూడా చైర్మన్ ఎర్రం రాజు సుందర్ రాజు యాదవ్ గారు భారస సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారులి

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



ఈ దేశంలో గత పది సంవత్సరాలుగా పనిచేస్తున్న భాజపా వ్యతిరేక విధానాలు ప్రజలందరూ గమనించాలన్నారు.. రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెచ్చారని, నేతన్నలకు జీఎస్టీ విధించారని, దేశాన్ని మతాల పేరిట, ప్రాంతాల పేరిట బిజెపి విడదీయాలని చూస్తుందన్నారు. బీసీ,ఎస్టీ, ఎస్సీ రైతు వర్గాలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి నిర్ణయాలను వ్యతిరేకిస్తూ, బిజెపి ప్రభుత్వం దేశాన్ని విచ్చినం చేయాలని చూస్తుందని దానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు, భారత్ జూడో పాదయాత్ర చేశారని ఉన్నారు. రెండో విడతలో మణిపూర్ నుంచి వరకు పాదయాత్ర చేశారని , ఆ పాదయాత్రలో రాహుల్ గాంధీ దేశంలో ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల సమస్యలను విని వాటినీ పరిష్కరించే దిశగా పాంచ్ న్యాయ్ అమలు చేస్తూ దేశాన్ని ముందుకు తీసుకుపోవడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. దేశంలో మొదటి విడత ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రజానాడి భాజపాకి వ్యతిరేకంగా ఉందని తెలిసి నరేంద్ర మోడీలో ఒక భయం పట్టుకుందన్నారు. దీంతో ముస్లింలకి ఆస్తి పంచుతారని అనడం, తాళిబొట్లు లాక్కుంటారని వారనే మాటలు చూస్తే బీజేపీకి ఓడిపోతామని భయం పట్టుకుందన్నారు.. కేవలం భాగోద్వేగాన్ని రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని అన్నారు. మన లౌకిక దేశంలో మనం అన్ని మతాలను గౌరవించుకోవాలని చట్టాలు తయారుచేసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసిన మోడీ ఎన్నికల్లో ఓడిపోతున్నామని ప్రజల్లో భావోద్వేగాన్ని ప్రచారం చేస్తున్నారని ప్రజలంతా వాటిని తిప్పి కొట్టాలన్నారు. బిజెపి వారు ఎన్నికలు వచ్చినప్పుడు మతం పేరిట రాజకీయం చేస్తున్నారని రాముడు అందరివారని దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతానని అన్నారని, అది సాధ్యం కాదని హరీష్ రావు అనే మాటలు చూస్తే వారు రైతులకు రుణమాఫీ కాకుండా చేయాలని చూస్తున్నారన్నారు. హరీష్ రావు రైతు రుణమాఫీ పై సవాల్ చేస్తూ ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారని హరీష్ రావు తన రాజీనామా పత్రాన్ని సిద్ధం చేసుకోవాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



హైదారాబాద్ ఏప్రిల్ 25, తెలంగాణ నుండి ఫోకస్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధాన సలహాదారు అభినందనలు వేంనరేందర్ రెడ్డి తన నివాసంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్ కవ్వంపల్లి సత్యనారాయణ మేడిపల్లి సత్యం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ , కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు



మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీ మైనం పల్లి హన్మంత్ రావు క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన క్రిస్టియన్స్ సోదరుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి గారు. క్రిస్టియన్ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బీజేపీ ప్రభువంలో జరిగిన మణిపూర్ హింస మానవ సమాజం ఐవీగుపడేలా ఉందన్నరు. అనంతరం కాలనీలో ఇంటికి ప్రచారం చేశారు కార్యక్రమంలో నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వేంకటేష్ యాదవ్, సతీష్, యాదగిరి, సుభాషిణి, రత్నం, అనిల్ , పుష్పలత తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.